ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ. 27.03.2026 సమయం. 18.10 గంటలు

ముఖ్యాంశాలు

**1.** రాష్ట్రాలకు వాణిజ్య ఎల్‌పిజి కేటాయింపును 70 శాతానికి పెంచాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది

**2.** రాష్ట్ర వ్యాప్తంగా ఈరోజు శ్రీరామ నవమిని పురష్కరించుకుని సీతారాముల కల్యాణోత్సవాలు వైభవంగా జరిగాయి. భద్రాచలం శ్రీ సీతారామ కల్యాణోత్సవంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొని పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించారు.

3. వచ్చే నెల 25వ తేదీన కొత్త పార్టీ ఏర్పాటుపై ప్రకటన చేయనున్నట్టు, జాగృతి అధ్యక్షురాలు కవిత ప్రకటించారు.

**4.** రాష్ట్రంలో తొలి సారిగా ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల కోసం 'లెజిస్లేటర్స్ స్పోర్ట్స్ మీట్ –2026' ను హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో రేపు, ఎల్లుండి నిర్వహిస్తారు.

**LPG:**

రాష్ట్రాలకు వాణిజ్య ఎల్‌పిజి కేటాయింపును 70 శాతానికి పెంచాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఇందులో భాగంగా ఉక్కు, ఆటోమొబైల్, వస్త్ర పరిశ్రమలతో పాటు ఇతర అధిక కార్మికులు గల పరిశ్రమలకు 20 శాతం కేటాయింపు చేయనుంది. ఈ విషయాన్ని కేంద్ర పెట్రోలియం, సహజ వాయువుల శాఖ మంత్రి హర్దీప్ సింగ్ పూరి సామాజిక మాధ్యమం ద్వారా తెలియజేశారు. వాణిజ్య ఎల్‌పిజి సరఫరాను సులభతరం చేయడమే ఈ చర్య లక్ష్యమని

తెలిపారు. పైపుల ద్వారా వచ్చే గ్యాస్ ప్రత్యామ్నాయం లేని పరిశ్రమలకు ప్రాధాన్యత ఇస్తామని మంత్రి తెలిపారు.

ఎన్.ఎస్.డి

**RAM NAVAMI –Lead**

రాష్ట్రంలో ఈరోజు శ్రీరామనవమి సందర్భంగా వాడ వాడలా రామ నవమి ఉత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. భద్రాచలం లోని మిథిలా స్టేడియంలో ఈ మధ్యాహ్నం శ్రీ సీతారాముల కల్యాణం అత్యంత వైభవంగా జరిగింది. సీతారాముల కల్యాణాన్ని తిలకించేందుకు భక్తులు విశేష సంఖ్యలో భద్రాచలం తరలివచ్చారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సతీ సమేతంగా ఈ కళ్యాణ మహోత్సవంలో పాల్గొని వేద మంత్రోచ్చారణల మధ్య రాష్ట్ర ప్రభుత్వం తరపున పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించారు.

----కల్యాణోత్సవం మాంగల్యధారణ ఆడియో-----

తెలుగు రాష్ట్రాల నలుమూలల నుంచి వేలాదిగా తరలి వచ్చిన భక్తులతో ఆలయ పరిసరాలు కిక్కిరిసిపోయాయి. ఈ ఉదయం హైదరాబాద్ నుంచి హెలికాప్టర్ లో భద్రాచలం చేరుకున్న ముఖ్యమంత్రి, శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయంలో స్వామి వారిని దర్శించుకున్నారు. అనంతరం 351 కోట్ల రూపాయలతో చేపట్టిన ఆలయ అభివృద్ధి తొలిదశ పనులకు ఆయన భూమి పూజ నిర్వహించారు. కళ్యాణ అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో.. రాష్ట్ర దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ... భూసేకరణ అనంతరం ఆలయ పునర్నిర్మాణ పనులు చేపట్టి.. గోదావరి పుష్కరాల నాటికి పూర్తి చేస్తామని తెలిపారు.

బైట్ ... కొండా సురేఖ

హైదరాబాద్ లో వాడ వాడలా సీతారాముల కల్యాణోత్సవాలు జరిగాయి. శ్రీరామనవమి శోభాయాత్ర హైదరాబాద్ సీతారాంబాగ్ లో ప్రారంభమై సుల్తాన్ బజార్ వరకు సాగుతోంది. శోభాయాత్ర జరిగే మార్గంలో పోలీసులు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు.

–పిటిసి, హైదరాబాద్

నల్గొండ పట్టణంలోని రామగిరి దేవాలయంలో సీతారాముల కళ్యాణోత్సవంలో రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పాల్గొని స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించారు.

-పిటిసి,నల్లగొండ

జోగులాంబ గద్వాల జిల్లాలో శ్రీరామ నవమి సందర్భంగా సీతారాముల కల్యాణోత్సవాలు అంగరంగ వైభవంగా జరిగాయి. మల్దకల్ మండలం కుర్తి రావులచెరువు, తాటికుంట గ్రామం ఆంజనేయ స్వామి దేవాలయంలో సీతారాముల కల్యాణ మహోత్సవ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

–PTC ,Jogulamba

సిరిసిల్ల:

రాజన్న సిరిసిల్ల జిల్లా వ్యాప్తంగా అన్ని దేవాలయాల్లో శ్రీరామనవ వేడుకలు ఘనంగా నిర్వహించారు .వేములవాడ రాజరాజేశ్వర స్వామి ఆలయంతో పాటు . 13 మండలాల్లోని గ్రామాల్లో శ్రీ సీతారాముల కళ్యాణ వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. జిల్లా వ్యాప్తంగా హనుమాన్ భక్తులు శోభాయాత్రలు నిర్వహించారు. జిల్లా లోని ఎల్లారెడ్డిపేట మండలం రాచర్ల గొల్లపల్లి, సిరిసిల్ల చిన్న బోనాల, సిరిసిల్ల పట్టణంలో జరిగిన శ్రీ సీతారామచంద్ర స్వామి కళ్యాణ వేడుకల్లో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, కె.తారకరామారావు పాల్గొన్నారు. కోనరావుపేట మండలం మామిడిపల్లి సీతా రామచంద్ర స్వామి కళ్యాణ మహోత్సవంలో ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్, జిల్లా ఎస్పి మహేష్ బి గితే పాల్గొన్నారు.

-పిటిసి, రాజన్న సిరిసిల్ల

వేములవాడలో జరిగిన సీతారామచంద్ర స్వామి కళ్యాణ మహోత్సవం అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈసారి కళ్యాణ మహోత్సవంలో ప్రత్యేకంగా బియ్యపు గింజల పై శ్రీరాముని

నామం ముద్రించిన తలంబ్రాలను ఉపయోగించారు. ఈ సందర్భంగా ఆలయ ఈవో రమాదేవి మాట్లాడుతూ...

బైట్ ... ఈవో రమాదేవి

–పిటిసి, రాజన్న సిరసిల్ల

నాగర్‌కర్నూల్ జిల్లా సిర్సనగండ్లలో శ్రీరామ నవమి వేడుకలు కన్నుల పండువగా జరిగాయి. రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రభుత్వం తరపున మంత్రి స్వామివారికి పట్టువస్త్రాలను, ముత్యాల తలంబ్రాలను సమర్పించారు.

-- Ptc, Nagar Kurnool

మంచిర్యాల జిల్లాలో శ్రీరామ నవమి సందర్భంగా పలు దేవాలయాలను ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు..పాత మంచిర్యాల లో ని రామాలయం లో జరిగిన సీతారామ కళ్యాణంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు.

–పిటిసి, మంచిర్యాల

మెదక్ జిల్లా లోని మెదక్, కౌడిపల్లి, నర్సాపూర్, రాజిపేట్, చాకరిమెట్ల ప్రాంతాలలో సీతారాముల కల్యాణం ఘనంగా నిర్వహించారు. కౌడిపల్లి మండలం రాజీపేట గ్రామంలో రామగిరి గుట్ట సీతారామ లక్ష్మణ ఆలయంలో ఆరుబయట కళ్యాణం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.

-పిటిసి, మెదక్

**కవిత పార్టీ:**

వచ్చే నెల 25 వ తేదీన కొత్త పార్టీ ఏర్పాటుపై ప్రకటన చేయనున్నట్టు , జాగృతి అధ్యక్షురాలు కవిత ఈరోజు నిజామాబాద్ లో ప్రకటించారు. మేడ్చల్ జిల్లా మునీరాబాద్ లో జరిగే సభలో దీనిపై ప్రకటన చేయనున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో నెలకొన్న ప్రజా సమస్యలపై పోరాటం చేయడానికి, సర్వోదయ తెలంగాణ కోసమే ఈ కొత్త రాజకీయ పార్టీ అవతరించనుందని స్పష్టం చేశారు.

-పిటిసి, నిజామాబాద్

**స్పోర్ట్స్ మీట్ :**

రాష్ట్రంలో తొలిసారిగా ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల కోసం 'లెజిస్లేటర్ స్పోర్ట్స్ మీట్–2026' నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. రేపు, ఎల్లుండి హైదరాబాద్ లోని ఎల్బీ స్టేడియం వేదికగా ఈ క్రీడా పోటీలు జరగనున్నాయి.

ప్రెస్ నోట్

**KHELO INDIA MHBNR:**

ఖేలో ఇండియా పథకం ద్వారా దేశంలో క్రీడా సంస్కృతిని పెంపొందిస్తూ, జాతీయ అంతర్జాతీయ స్థాయిలో రాణించగల క్రీడాకారులను తయారు చేయడం కేంద్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని మహబూబ్ నగర్ పార్లమెంటు సభ్యురాలు డీకే అరుణ తెలిపారు. మహబూబ్ నగర్ లో యువజన సంఘాలకు కేంద్ర యువజన క్రీడా శాఖ అందించిన స్పోర్ట్స్ కిట్లను ఎం.పి. డి.కె.అరుణ పంపిణీ చేశారు.

Byte డీకే అరుణ

- Ptc-Mahabubnagar

**వంటగ్యాస్:**

రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఎల్ పి జీ వంట గ్యాస్ నిల్వలు సరిపడా ఉన్నాయని, వినియోగదారులు ఎలాంటి ఆందోళనలకు గురికావద్దని, రాజన్న సిరిసిల్ల జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి బుచ్చిబాబు ఒక ప్రకటనలో తెలిపారు.

–పిటిసి, రాజన్నసిరిసిల్ల

**పెట్రోల్ కొరత లేదు:**

ఆసిఫాబాద్ జిల్లాలో పెట్రోల్, డీజిల్, గ్యాస్ కోరతపై ఎటువంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని జిల్లా అదనపు కలెక్టర్ డేవిడ్, జిల్లా ఎస్పీ నితిక పంత్ వేర్వేరు ప్రకటనలో పేర్కొన్నారు.

సామాజిక మాధ్యమాల్లో వచ్చే పోస్టులను నమ్మవద్దని సూచించారు.. జిల్లాలో ఎక్కడ కూడా పెట్రోల్ డీజిల్ ఇబ్బందులు లేవని పేర్కొన్నారు.

–పిటిసి, ఆసిఫాబాద్

**శాంతి పురస్కారం:**

రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావుకు ఇంటర్నేషనల్ ఇంటర్‌ఛేంజ్ డెవలప్‌మెంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మకమైన 'గ్రాండ్ ప్రైజ్ ఫర్ కాంట్రిబ్యూషన్ టు వరల్డ్ పీస్' అవార్డును ప్రదానం చేశారు.

–పిటిసి, నాగర్ కర్నూల్